క్లుప్తంగా

సీఎంను కలిసిన చల్లా శ్రీలక్ష్మి



అవుకు: విజయవాడ తాడేపల్లిలోని సీఎం క్యాంప్ ఆఫీస్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని దివంగత ఎమ్మెల్సీ చల్లా భగీరథ్ రెడ్డి సతీమణి అవుకు జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి సోమవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెతో పాటు కుమారులు చల్లా రాజ్యాభిషేక్ రెడ్డి, జూనియర్ చల్లా రామక్రిష్టారెడ్డి, ఆమె తండ్రి రాఘవేంద్రరెడ్డిలు సీఎంకు శాలువా కప్పి పుష్ప గుచ్చం అందించారు.

నిత్యాన్నదానానికి రూ.2లక్షల విరాళం



దాతలను సత్కరించిన దృశ్యం

డోన్ టౌన్: శ్రీతత్వమసి అయ్యప్పస్వామి ఆలయంలో చేపట్టిన నిత్యాన్నదాన పథకానికి పట్టణానికి చెందిన లింగయ్య, కాంతమ్మ దంపతుల కుమారుడు, కోడలు రాఘవేంద్ర, మౌనికలు రూ.2,22,222 విరాళమిచ్చారు. సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులు చలం, సుబ్రమణ్యం, ప్రకాష్, అర్జున్, ప్రజా వైద్యశాల మల్లికార్జున, లక్ష్మీనారాయణలకు అందజేశారు. అనంతరం సభ్యులు దాతలను సత్కరించారు. కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు రాఘవమోక్ష, ఆర్యన్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

బనగానపల్లె రూరల్: ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ వర్కర్లు, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని బనగానపల్లె సీడీపీఓ ఉమామహేశ్వరమ్మ సూచించారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ బనగానపల్లె మండలం పాతపాడు అంగన్‌వాడీ కేంద్రం-2 బీసీకి, హుస్సేనాపురం అంగన్‌వాడీ కేంద్రం-2 ఓసీ, అవుకు మండలం లింగంబోడు అంగన్‌వాడీ వర్కర్ ఓసీ, బేతంచెర్ల మండలం ముద్దవరం అంగన్‌వాడీ కేంద్రం ఓసీ, అవుకు అంగన్‌వాడీ సెంటర్-3 ఎస్టీ, బేతంచెర్ల అంగన్‌వాడీ సెంటర్-4 బీసీ-డి, గూటుపల్లి అంగన్‌వాడీ సెంటర్-1 ఓసీ, ఆర్ బుక్కాపురం ఎస్సీకి కేటాయించినట్లు సీడీపీఓ తెలిపారు. వర్కర్ పోస్టుకు 10, ఆయా పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. అర్హత కలిగిన మహిళలు దరఖాస్తులను ఈ నెల 10వ తేదీలోపు బనగానపల్లె సీడీపీఓ కార్యాలయంలో అందజేయాలన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

కోవెలకుంట్ల: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘ-2023 క్యాలెండర్, డైరీని ఎంఈఓ తిమ్మారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి శివప్రసాద్, ఆర్థిక కార్యదర్శి శ్రీపతి, మండల కార్యదర్శి నీరజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

కోవెలకుంట్ల: పట్టణంలోని మూడవ గ్రామ సచివాలయ పరిధిలో రూ.20 లక్షలతో 1,150 మీటర్ల మేర డ్రెయినేజీ నిర్మాణ పనులకు సోమవారం పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీడీఓ మహబూబ్‌దౌలా, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరీష్ హాజరయ్యారు. నాల్గవ గ్రామ సచివాలయ పరిధిలోని ఎల్ఎం కాంపౌండ్‌లో రూ.3 లక్షలతో 54 మీటర్ల మేర సీసీ రోడ్డు, ఇరువైపులా డ్రెయినేజీ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. సుంకులమ్మ గుడి సమీపంలో రూ.17 లక్షలతో 154 మీటర్ల మేర సీసీ రోడ్డు, ఇరువైపులా డ్రెయినేజీ పనులు ప్రారంభమయ్యాయి. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి స్థానికులు అందించిన వినతుల మేరకు ఆయా చోట్ల అభివృద్ధి పనులు చేపడుతుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మెనూ పాటించాలి

బనగానపల్లె: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించాలని ఎంఈఓ స్వరూప సూచించారు. సోమవారం బత్తులూరుపాడు ఎంపీపీ పాఠశాలను తనిఖీ చేశారు. రికార్డులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

ముగ్గుల పోటీలు

బేతంచెర్ల: మండల పరిధిలోని గోరుమానుకొండలో నూతన ఆంగ్ల సంవత్సరం, సంక్రాంతిని పురస్కరించుకుని గ్రామ యూత్ ఆధ్వర్యంలో సోమవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సర్పంచ్ వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్ఎం వీరారెడ్డి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.



డోన్‌లో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న లబ్ధిదారులు, ఉద్యోగులు



దేవరబండలో పింఛన్లు అందిస్తున్న సర్పంచ్ పద్మావతమ్మ, ఎంపీటీసీ మహేశ్వరమ్మ



బేతంచెర్లలో పెన్షన్ మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ, నగర పంచాయతీ చైర్మన్



సిమెంట్ నగర్‌లో సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న సర్పంచ్, తదితరులు

ఆనందమానందమాయె!

పింఛన్ లబ్ధిదారుల్లో సంతోషం వెల్లివిరుస్తోంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.2వేల పెన్షన్ మొత్తాన్ని రూ.3 వేల వరకు పెంచుకుంటూ పోతామని ప్రజాసంకల్ప పాదయాత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి పింఛన్‌ను రూ.2,250కు పెంచారు. రెండోసారి 2022 జనవరిలో రూ.2,500 పెంచారు. తాజాగా నూతన సంవత్సర కానుకగా ఈనెల నుంచి పింఛన్‌ను రూ.2,750కు పెంచారు. అలాగే అర్హులకు అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో కొత్త వారికీ పింఛన్లు మంజూరు చేశారు. దీంతో పెంచిన మొత్తం తీసుకుంటున్న లబ్ధిదారులు ఒకపక్క.. పింఛన్‌కు కొత్తగా అర్హత పొందిన లబ్ధిదారులు మరో పక్క ఆనందం వ్యక్తం చేస్తూ జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్నారు. – డోన్/కోవెలకుంట్ల

- పింఛన్ లబ్ధిదారుల్లో వెల్లివిరిసిన సంతోషం
- వివిధ సాంకేతిక కారణాలతో రద్దయిన పింఛన్ల పునరుద్ధరణ
- సీఎం చిత్రపటానికి లబ్ధిదారుల పాలాభిషేకం

డోన్ రూరల్: మండల పరిధిలోని దేవరబండ గ్రామంలో ఎంపీటీసీ సభ్యురాలు మహేశ్వరమ్మ, సర్పంచ్ పద్మావతమ్మలు పెన్షనర్లకు పింఛన్ అందజేశారు. – బేతంచెర్ల: పట్టణంలోని శ్రీనగర్ కాలనీలోని షాదీఖానాలో ఎంపీడీఓ వెంగన్న, నగర పంచాయతీ చైర్మన్ రమేష్ బాబు ఆధ్వర్యంలో కొత్తగా పింఛన్ మంజూరైన లబ్ధిదారులకు ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి సోమవారం మంజూరు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యుడు మూర్తుజావలీ, నాయకులు బాబుల్ రెడ్డి, ఖాజా పాల్గొన్నారు. సిమెంట్ నగర్ గ్రామంలో సర్పంచ్ ఎస్తేరమ్మ, ఉప సర్పంచ్ మమత, ఎంపీటీసీలు ఇందిరమ్మ, శాంతి, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ,గ్రామ నాయకులు యాకోబ్, సత్యం, యోబ్, నాగరాజు, ఓం శివ, గిడ్డయ్య ఆధ్వర్యంలో కొత్త పెన్షన్ లబ్ధిదారులకు పత్రాలు, వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ చేశారు.

ఊపిరాగినంత పని అయింది



పది ఎకరాల పొలం ఉండటంతో పెన్షన్ నిలిపేసినట్లు నోటీసులు వచ్చాయి. తగిన ఆధారాలు చూపడంతో తిరిగి వెంటనే పెన్షన్‌ను పునరుద్ధరించారు. ఈనెల పెంచిన రూ.250తో పాటు మొత్తం రూ.2,750ల పెంఛన్‌ను అందుకున్నాను. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి సదా కృతజ్ఞతాభావంతో ఉంటాం.

– బోయ రంగమ్మ
, మల్యాల గ్రామం, డోన్ మండలం

దిక్కుతోచలేదు



నాపేరుపై పది ఎకరాల పొలం ఉన్నట్లు చూపుతుండటం వల్ల పెన్షన్ రద్దు చేసినట్లు నోటీసులొచ్చాయిరు. సచివాలయ అధికారులను సంప్రదించి ఆధారాలను చూపాను. రెవెన్యూ అధికారుల నుంచి 5.99 ఎకరాల మాత్రమే ఉన్నట్లు రికార్డు సమర్పించాను. దీంతో వెంటనే వితంతు పెన్షన్‌ను పునరుద్ధరించారు. పంటలు సకాలంలో పండక పోవడంతో పెన్షన్ మొత్తమే జీవనాధారమైంది. జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటాం. –వెంకటేశ్వరమ్మ, హనుమంతురాయునిపల్లె, ప్యాపిలి మండలం.

రేయింబవళ్లు పనిచేశాం

ప్రతి ఏడాది జరిగే ఆడిటలోభాగంగా కొన్ని సాంకేతిక సమస్యల వల్ల పలువురి పెన్షనర్లు రద్దుచేసినట్లు నోటీసులు జారీ చేయాల్సి వచ్చింది. అయితే ప్రభుత్వం ఏ ఒక్క లబ్ధిదారునికి అన్యాయం జరగకూడదని భావించడంతో పునర్ విచారణ చేసి 99 శాతం మంది లబ్ధిదారులకు పునరుద్ధరించాం. దీనికోసం సచివాలయ ఉద్యోగులు రేయింబవళ్లు కష్టపడ్డారు. డోన్ మునిసిపల్ పరిధిలో ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లించే కుటుంబాల పరిధిలో ఉన్న వారితో పాటు అనేక గృహాలు ఉన్న 99 మంది పెన్షన్లు మాత్రమే పెండింగ్‌లో ఉంచాం. – వెంకటేశ్వర్లు, మునిసిపల్ కమిషనర్, డోన్

బనగానపల్లె నియోజకవర్గంలో..

బనగానపల్లె నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో కొత్తగా 1,286 మందికి వృద్ధాప్య, వితంతు, చేనేత, దివ్యాంగ పింఛన్లు మంజూరయ్యాయి. వీటితో పాటు వివిధ కారణాలతో 644 మంది లబ్దిదారులకు సంజాయిషీ కోరుతూ నోటీసులిచ్చారు. వీటిలో అప్పటికప్పుడే 586 పింఛన్లు పునరుద్ధరించి పింఛన్ మొత్తాన్ని అందజేశారు. మిగిలిన 58 నోటీసులపై విచారణ జరుపుతున్నారు. కొత్త పింఛన్లు, పునరుద్ధరణ పింఛన్లు, గతంలో ఉన్న పింఛన్లతో కలుపుకుని నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 37,300 మందికి ఈ నెల పింఛను అందనున్నాయి. పింఛన్ మొత్తం పెంపు, కొత్త పింఛన్ల విడుదలతో అవ్వాతాతలు, అక్కాచెల్లెమ్మ, అన్నదమ్ముల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.



కోవెలకుంట్లలో సుబ్బమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ నాగేంద్ర

వృద్ధాప్యంలో ఆసరా



కోవెలకుంట్ల మేజర్ గ్రామ పంచాయతీలోని ఎల్ఎం కాంపౌండ్‌లో నివాసం ఉంటున్న ఈ వృద్ధురాలిపేరు పొన్నపాటి భాగ్యమ్మ. ఆరు నెలల క్రితం భర్త రత్నం వృద్ధాప్యం మీద పడి మృత్యువాత పడ్డాడు. ఈమెకు 70 ఏళ్ల వయస్సు ఉంది. భర్త మృతి చెందటంతో కుమార్తె సునీత, అల్లుడు దేవరాజు ఈమె వద్దే ఉంటున్నారు. భాగ్యమ్మ వేలిముద్రలు పడకపోవడంతో ఆధార్ అప్‌డేట్ అయ్యేందుకు రెండు నెలల సమయం పట్టింది. తర్వాత గ్రామ సచివాలయంలో పింఛన్‌కు దరఖాస్తు చేసుకోగా కొత్త పింఛన్ మంజూరైంది. ప్రభుత్వం అందించే రూ. 2,750 వృద్ధాప్యంలో ఎంతో ఆసరాగా ఉంటుందని ఆనందం వ్యక్తం చేస్తోంది.

కొత్తగా మంజూరైన పింఛన్ల వివరాలు	
మండలం	మంజూరు సంఖ్య
డోన్	405
బేతంచెర్ల	375
కోవెలకుంట్ల	199
బనగానపల్లె	462
కొలిమిగుండ్ల	203
అవుకు	272
సంజామల	150

- కోవెలకుంట్ల: సంజామల మండలం రెడ్డిపల్లె గ్రామ వలంటీర్ ప్రవీణ్‌కుమార్ సోమవారం నంద్యాలకు లబ్దిదారురాలికి వెళ్లి పింఛన్ అందజేశారు. గ్రామానికి చెందిన ఎరుకలి తులశమ్మకు వితంతు పింఛన్ వస్తోంది. ప్రసవ నిమిత్తం ఈమె కోడలు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. తులశమ్మ తోడుగా వెళ్లి అక్కడే ఉండాల్సి వచ్చింది. వైద్య ఖర్చులకు ఆసరాగా ఉంటుందని భావించిన వలంటీర్ ఆసుపత్రికి చేరుకుని పింఛన్ అందజేశారు.
- కొలిమిగుండ్ల: గొర్విమానుపల్లె సచివాలయం వద్ద పింఛన్‌దారులతో కలిసి సర్పంచ్ రామాంజనేయులు సోమవారం సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పింఛన్ సొమ్ము అందజేసి స్వీట్లు పంపిణీ చేశారు.
- ప్యాపిలి: మండల పరిధిలోని గార్లదిన్నె గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సీమ మనోహరమ్మ, కర్నూలు కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ సీమ సుధాకర్ రెడ్డి సోమవారం కొత్తగా మంజూరైన పింఛన్‌దారులకు మంజూరు పత్రాలు అందజేశారు.

నెల రోజులకే ఫించన్ మంజూరు



నెలన్నర క్రితం నా భర్త చంద్రశేఖర్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. వితంతు పింఛన్‌కు దరఖాస్తు చేసుకోగా రేషన్‌కార్డులో తన భర్త పేరును తొలగించేందుకు సాంకేతిక సమస్య తలెత్తింది. గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్ సహకారంతో దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం పింఛన్ మంజూరు కావడం సంతోషంగా ఉంది. – శ్రీదేవి, లబ్ధిదారురాలు, కోవెలకుంట్ల

బైరి నరేశ్‌ను అరెస్టు చేయాలి

ప్యాపిలి: అయ్యప్ప స్వామిని కించపరిచి భక్తుల మనోభావాలను దెబ్బతీసిన బైరి నరేశ్‌ను అరెస్టు చేయడంతో పాటు కఠినంగా శిక్షించాలని అయ్యప్ప భక్తులు సుధాకర్ నాయుడు, రాజా మురళీకృష్ణ, చిన్న రామాంజనేయులు తదితరులు కోరారు. సోమవారం వారు తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ, ఎస్ఐ రాకేశ్‌కు వినతి పత్రం అందజేశారు.

భక్తిశ్రద్ధలతో పల్లకీ సేవ

బనగానపల్లె రూరల్: యాగంటి క్షేత్రంలో ఉమామహేశ్వరస్వామికి సోమవారం పల్లకీ సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఏకశిలా రూపంలో కొలువైన శివపార్వతులకు ఉదయం ఆలయ ఈఓ చంద్రశేఖరరెడ్డి, చైర్మన్ తోట బుచ్చిరెడ్డిల ఆధ్వర్యంలో అభిషేకం, అర్చన తదితర ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం పల్లకీ సేవా నిర్వహించారు.

ట్యాబ్‌ల పంపిణీ

బనగానపల్లె రూరల్: మండలంలోని నందవరం గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు మంగళవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చౌడేశ్వరీదేవి ఆలయ చైర్మన్ పీఆర్ వెంకటేశ్వరరెడ్డి, ఎంఈఓ స్వరూప, పార్టీ నాయకులు తులసీశ్వరరెడ్డి, వడ్డె వెంకటరమణ, నాగరాజు, రమేష్ పాల్గొన్నారు.



విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న దృశ్యం

అర్హులందరికీ పింఛన్లు

డోన్: అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు మునిసిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. పట్టణంలోని 7వ సచివాలయం పరిధిలో సోమవారం వైఎస్సార్ పెన్షన్ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వివిధ కారణాలతో రద్దు చేసిన 675 పింఛన్లను విచారించి పునరుద్ధరించామన్నారు. అనంతరం 140 మంది లబ్ధిదారులకు రూ.2,750 చొప్పున పింఛన్ అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బుర్రు రమాదేవి, మహేశ్వరరెడ్డి, వార్డు ఇంచార్జీ సతీష్, శ్రీధర్‌నాయుడు, జనార్దన్ పాల్గొన్నారు.

స్టేడియం నిర్వహణ బాధ్యత క్రీడాకారులదే

డోన్ టౌన్: నూతనంగా నిర్మించి ప్రారంభించిన ఇండోర్ స్టేడియం నిర్వహణ బాధ్యత క్రీడాకారులదేనని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ సూచించారు. సోమవారం ఎంఈఓ ప్రభాకర్, మున్సిపల్ ఏఈ జనార్దన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుబ్బరాయుడు, కౌన్సిలర్ మల్లికార్జున రెడ్డిలతో కలిసి స్టేడియంలో క్రీడాకారులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు.



లబ్ధిదారులకు పింఛన్ అందజేస్తున్న చైర్మన్ సప్తశైల రాజేష్

వెంకన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే కాటసారి రామిరెడ్డి



తిరుమలలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జయమ్మ దంపతులు కుటుంబ సభ్యులు

బనగానపల్లె: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమలలోని వేంకటేశ్వరస్వామిని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జయమ్మ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. నూతన ఆంగ్ల సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని స్వామి వారిని కోరినట్లు ఎమ్మెల్యే రామిరెడ్డి తెలిపారు.

ఉత్తర ద్వార దర్శనం.. పుణ్యఫలం

- భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి వేడుకలు
- తరలివచ్చిన అశేష భక్త జనం

కోవెలకుంట్ల: బనగానపల్లె నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం వైకుంఠ ఏకాదశి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కోవెలకుంట్ల పట్టణంలోని శ్రీదేవి, భూదేవి సహిత పాండురంగ విఠలేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు వేణుగోపాలాచార్యులు, సుదర్శనాచార్యుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామివారికి విశేష పూజలు, పూల అలంకరణ, పురుష, శ్రీ, భూసూక్త విధానేన అభిషేకాలు, వేద పారాయణం, అష్టోత్తర శతనామావళి, మహా మంగళ హారతి, తదితర కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం భక్తులు ఉత్తర ద్వారం ద్వారా ఆలయంలోకి ప్రవేశించి స్వామివారిని దర్శించారు. అలాగే మండలంలోని భీమునిపాడు, కలుగొట్ల, రేవనూరు, బిజనవేముల గ్రామాలతోపాటు సంజామల మండలంలోని పేరుసోముల, గిద్దలూరు, ఆకుమల్ల, ముక్కమల్ల, సంజామల గ్రామాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి.

- బనగానపల్లె: పట్టణంలోని భానుముక్కలలో వెలసిన వేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు తెల్లవారు జాము నుంచి క్యూకట్టారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని భక్తిశ్రద్ధలతో స్వామి వారికి పూజలు చేశారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు కాటసాని ప్రసాదరెడ్డి దంపతులు, అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి దంపతులతో పాటు పలువురు ప్రముఖులు, భక్తులు ఉత్తర ద్వారం నుంచి స్వామిని దర్శించుకున్నారు. మండలంలోని జయజ్యోతి సిమెంట్ ఫ్యాక్టరీలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలోనూ భక్తులు పూజలు నిర్వహించారు.
- అవుకు: వైకుంఠ ఏకాదశి వేడుకలు మండల కేంద్రంలోని చెన్నకేశవ స్వామి ఆలయం ప్రాంగణంలో వైభవంగా జరిగాయి. స్వామివారి ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు బారులు తీరారు. అవుకు మండల ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డితో పాటు పలువురు స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే చెన్నకేశవస్వామి భక్త బృందం.. స్వామివారిని గరుడవాహనంపై కొలువుంచి పురువీధుల్లో పల్లకీసేవ నిర్వహించారు.
- కొలిమిగుండ్ల: అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలోని పురాతన చింతల వెంకటరమణ స్వామి ఆలయంలో జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, సరస్వతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.
- బేతంచెర్ల: శ్రీలక్ష్మీ మద్దిలేటి నరసింహ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఈఓ పాండురంగారెడ్డి, చైర్మన్ సీతారామా చంద్రుడు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత మద్దిలేటి నరసింహస్వామి శాంతి కళ్యాణం యజ్ఞయాగాదుల మధ్య కనుల పండువగా జరిగింది. అంతకుముందు స్వామి వారు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలి రావడంతో ఆలయ ఆవరణం కిక్కిరిసింది. ఆలయ ఈఓ, చైర్మన్, సీఐ ప్రియతం రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు లక్ష్మణ్ నాయుడు, ఈశ్వర్‌రెడ్డి, క్రిష్టారెడ్డి, హనుమంత్ రెడ్డి, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, డోన్ ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామచంద్రుడు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని చెన్నకేశస్వామి ఆలయం, నంద్యాల రహదారిలోని గోపాలకృష్ణ బృందావనం, పలక చింతమాను ఆలయాల్లోనూ ప్రత్యేక పూజలు చేశారు.
- డోన్ టౌన్: మండలంలోని అవులదొడ్డి గ్రామ సమీప కొండల్లో వెలసిన శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి, పట్టణంలోని శ్రీగోదాదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం ఉత్తర ద్వారం గుండా స్వామి వార్లను దర్శించుకున్నారు.
- ప్యాపిలి: మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు సాయిబాబా, నీలకంఠేశ్వర స్వామి, ఆంజనేయ స్వామి ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకున్నారు.



అవుకు: ఉత్తరం ద్వారంలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు



ఆవులదొడ్డి గ్రామంలో శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామికి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



పూజల్లో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి దంపతులు



బేతంచెర్ల: మద్దిలేటిస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం కోసం బారులు తీరిన భక్తులు



బనగానపల్లెలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్తంభం వద్ద పూజలు చేస్తున్న భక్తులు



కోవెలకుంట్లలో పూజలందుకుంటున్న శ్రీదేవి, భూదేవి సహిత పాండురంగ విఠలేశ్వరుడు



కోవెలకుంట్ల: పాండురంగస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి క్యూలో ఉన్న భక్తులు

సుఖ సంతోషాలతో సాగాలి

- సీనియర్ సివిల్ జడ్జి తంగమణి



కేక్ కట్ చేసి వేడుకలు చేసుకుంటున్న దృశ్యం

డోన్ టౌన్: నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి తంగమణి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పఠాన్ షియాజ్‌ఖాన్‌లు అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం బార్ కౌన్సిల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో బార్ కౌన్సిల్ అధ్యక్షుడు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రాగుల రాముడు, సీనియర్ న్యాయవాదులు నాగభూషణంరెడ్డి, ఎస్టీ హరూన్, మధుసూదనరెడ్డి ఉన్నారు.

పొదుపు మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

అవుకు: పొదుపు మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని వైఎస్సార్‌సీపీ మండల సీనియర్ నాయకుడు చల్లా సూర్య ప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం కేడీసీసీ బ్యాంక్ ఉప్పలపాడు బ్రాంచ్‌లో నాలుగు పొదుపు లక్ష్మి గ్రూపులకు రూ.20 లక్షలు రుణాలను కేడీసీసీ బ్యాంక్ ఇన్‌చార్జ్ మేనేజర్ ఇస్మాయిల్‌తో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా సూర్యప్రకాశ్‌రెడ్డి మాట్లాడారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని బందార్లపల్లె సమీపంలో ఉన్న పురాతన నేల బిలుం మల్లేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి అనంతపురానికి చెందిన పారిశ్రామిక వేత్త బాచం రామ్మోహన్‌రెడ్డి సోమవారం రూ.25 వేలను ఆలయ కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు. అంతకు ముందుగా స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.